Life Science Bulletin - June 2015 Vol. 12(1) : 00-00 ISSN (Print) : 0973 5453 ISSN (Online) : 2321-7952

STUDY OF ETL IN CULTIVATION OF NON-BT COTTON AND BT COTTON

B. Chittaranjan Rao, T. Vekatesham and Shaik Giribabu
Department of Zoology, Nagarjuna Govt. College, Nalgonda (Telangana)

ABSTRACT : A research was carried out to evaluate Economic Threshold Level (ETL) in cultivation of Bt-cotton and non Bt-cotton by studying populations of *Helicoverpa armigera* (Hubner) using synthetic pheromones and also their egg, larval (boll worms) populations and damage caused by this pest along with phenology of cotton (*Gossypium hirsatum*) crop and cultivation costs for growing. This was studied during 2013-14 and 2014-15 karif season at Nalgonda district in Telangana State and it was found that growing Bt-cotton is profitable than Non Bt-cotton.

Key words : *Pheromone, Funnel trap, Bt-cotton.*

INTRODUCTION

Chemicals that are produced to make communications between individuals of the same species are called as pheromones (Karlson & Luscher,1959 and Karlson & Butenandt,1959). Synthetic sex pheromones mimicking insect pheromones used to attract the opposite sex insects (Siddiqi,1988 and Singh *et al.*,1990). Pheromone can also be used to monitor to estimate the pest population status in a field and to analyze the population size of the pest (Campion *et al.*,1987; Dhawan & Simwat,1996; Amin & Foda,1998 and William,1999). Pheromone trap catches of insects also be useful in predicting the future pest population in the fields because a pest insect population monitored by pheromone trap catching will be in correlation with its larval population in the field and damage to the host plants. (Roger Leonard *et al.*,1989; Prabhakar *et al.*,1998; Christopher & Wayne Berisford,2001 and Surulivelu & Khanan,2003). The agricultural pests can be controlled by using pheromones (Hall *et al.*,1994 and GrelenStelte,1999). Pheromones can be used as an IPM tool in studying population density and recommending pesticide dosage judiciously in accordance with pest population for controlling bollworms (Thomas,2009). But all the measures of controlling boll worms particularly in cotton fields not up to expectation, as India evidenced more than 1.5 lakh cotton farmers committing suicides much more than global average between 1995-2005 (NCRB reports). In the year 2002 Monsanto commercially introduced Bt-Cotton which was resistant to boll worms. Bt-cotton variety, Bollguard I, contains a protein Cry1Ac, which is synthesized using a gene--Cry1AC--derived from soil bacterium Bacillus thuringiensis. But in the same year research done and found that bollworm was developing resistance to Bt-cotton in the Arizona of USA (Timothy et al.,2004). Since then much research was done and reported that the bollworms developed resistance to Bt-cotton variety (Keshav,2005). As Bt-cotton fails Monsanto introduced Bt-II cotton which contains Cry 2Ab protein in addition to Cry 1Ac and for this also boll worms resistance reported at laboratory level experiments but not at field (Bruce and Yves,2010). Even after this, cotton farmers committing suicides and it is more than 1.2 lakes till 2012 (NCRB report).

So in the present research work, populations of *H.armigear* (Hubner), was studied using synthetic pheromones and also their egg, larval (boll worms) populations and damage caused by this pest along with phenology of cotton (*G.hirsatum*) crop and cultivation costs for growing Non Bt-cotton and Bt-cotton. It has been tried to correlate and evaluate Economic Threshold Level (ETL) in cultivation of Bt-cotton and non Bt-cotton.

MATERIAL AND METHODS

Experimental trails were carried out during the Karif season of the years 2013-2014 and 2014-2015 at Nalgonda district, Telangana state. The crop verities of Cotton (*G.hirsatum*), (Malvaceae) selected for this study were the Bt-cotton *i.e.* Bollgaurd-II and a non-Bt cotton variety. Bt-cotton was resistant to all types of boll worms and moderately resistant to sucking pests. Non-Bt cotton variety was moderately resistant to boll worms and sucking pests. The research was carried out in Nalgonda district, Telangana state. Two fields were selected at Mandra village in Narketpally mandal, located about 25 km away, North to Nalgonda town. First field (Field-1) was of non-Bt cotton cultivation and in the second (Field-2) Bt-II variety was cultivated. Both the fields were purely rain water harvesting fields and maintained as Farmer Practice procedure. Adult populations of *H.armigera*, Hubner (Lepidoptera : Noctiudae), was also studied using synthetic sex pheromone traps to study the infestation. This pest was selected because this is one of the major damaging pests to cotton.

In each selected field, eight Pheromone traps were erected for *H.armigera*, pheromone lures were installed in the traps. Ten cotton plants were also selected randomly to study the phenology of the plants, insect infestation and damage to the plants. Fields were visited for once in every week and data collected from pheromone traps insect vise as well as plant data and infestation to the plants. Research layout was same for 2013-2014 and 2014-2015 crop seasons. In the first crop season *i.e.* 2013-2014 research work was started from 19th August,2013 and continued up to 24th March,2014 and in the second crop season 2014-

*Author for correspondence (email :) Received 15.03.2015 Accepted 28.05.2015

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

కవి'తా'ధర్మం

– డా. ఎన్. కృష్ణమల, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల - నర్సాపూర్, మెదక్.

మనిషి జీవితంపై ప్రభావితం చూపేది కుటుంబం, సమాజం, గురువు అపై కవి - అన్న విషయాన్ని అంగీకరిస్తే, ఆ కవి గురువును, ఆ గురువు సమాజాన్ని, ఆ సమాజం కుటుంబాన్ని ప్రభావితం చేస్తుందన్నది సత్యం. ఇక్కడ జగత్తుకే మార్గదర్శకత్వం వహించేవాడు కవి అన్న విషయం రూఢి అవుతుంది. ధర్మార్థకామమోక్షాలవైపు నడిపించే 'కవి'కి కూడా కవితాధర్మం ఒకటి ఉంటుందని మన ప్రాచీన అలంకారికుల నుండి నేటి విమర్శకుల వరకు మనకు బోధిస్తూనే ఉన్నారు.

"కవి మానవుడు. అతనికి మానవ సమాజం ప్రేరణ నిస్తుంది. అతని కావ్యానికి అంగీకృతి చేకూర్చేది మానవ సమాజమే. కనుక ఈ విశాల పునాదిపై మనం సాహిత్యానికి మానుషత్వం గిటురాయని భావిస్తాము." (సదాశివ రావు, పాములపర్తి. భారతీయ సాహిత్య పరిణామ పరిశీలన. 2017: 40) అనే వాక్యాల్లో - సమాజంలో మానవత్వం నెలకొల్పటమే కవి ధ్యేయంగా, కవితాధర్మంగా కనిపిస్తుంది. అది రసాత్మకమైన కావ్యంగానో, రీతి - వక్రోక్తి - ధ్వని - వైచిత్ర్యంతో కూడిన మహాకావ్యంగానో, సత్యం-శివం-సుందరమైన గద్యంగానో ప్రకటితమవ్వచ్చు.

"ఎవరిని సముద్ధరించవలెనని నీవు కావ్యము వ్రాయుదువో అది వారికర్థమగునట్లుండ వలయును. సామ్యవాద సాహిత్యము సాధారణ మానవుని సముద్ధరించుట లక్ష్యముగా కలది. అందువలన ఈ సాహిత్యము వారికర్థమగునట్లుండవలయును. సాధారణ మానవులనగా కార్మికులు. పనిచేసి బ్రతుకువారు. బ్రతుకు తెరువు పని చేయుటయే అయినవారు... ఎవరిని ప్రబోధించు ఉద్దేశముతో ఈ సాహిత్యము బయలుదేరినదో వారికిది యర్థమగుచున్నదా అని ప్రశ్న. ఇది ప్రశ్నయగుచో వారికర్థమగుట లేదా అన్న ప్రశ్నయు కలదు. కవిత్వము ప్రజల కొరకే గదా వ్రాయబడును. మరి కవిత్వము ప్రజల కర్థమగుచున్నదా? ఎవరి సంగతి మనమందులో వ్రాసినామో ఆ సంగతి వారికర్థమగుట అంత ముఖ్యము కాదు. ఆ సంగతి వారి నిత్యానుభవములోనున్నదేగదా. అది అనుభవము లేని ఇతరులకది అర్థము కావలయును. మధ్య తరగతి సమాజమునకర్థము కావలయును. వారి ద్వారా ఆ విషయము మరియు విలువలు సలవలుగా వ్యాపించును. ఇందరి సహాయానుభూతియు వారికుండును. సమాజమును క్రొత్త చైతన్యముతో నింపుట కొరకే సామ్యవాద సాహిత్యము బయలుదేరినది" (రామకోటిశాస్త్రి, కేతవరపు. 2002: 43) అంతేకాదు -

"సాహిత్యమెప్పుడును కార్మిక కర్షక సైనిక జన సంబంధము కలిగి వారికి ప్రేరణము కలిగించునదిగా నుండవలయును. జనసామాన్యమునకు సన్నిహితమై వారియందు నిరక్షరాస్యతను పారద్రోలగలిగిన స్థితి గల సాహిత్యమే సాహిత్యము. జన సామాన్యము కందుబాటులో నుండుటకు కావలసినంత సాహిత్యము సృజింపబడవలెను. రచయితలు సాహిత్యమును ప్రజల అవసరాలకు అనుగుణముగా ఉత్పత్తి చేయవలయును" (రామకోటిశాస్త్రి, కేతవరపు. 2002: 46).

ఈ మాటలు సాహిత్య ధర్మాన్ని తెలియజేస్తున్నాయి. పరోక్షంగా కవి లేదా రచయిత యొక్క బాధ్యతను ప్రకటిస్తున్నాయి. 'సహితస్య భావమ్ సాహిత్యమ్' అనే మన పూర్వ అలంకారికుల మాటలో కూడా ఇదే అంతరార్థం.

"సృజన ఫలం అపూర్వంగా ఉండాలి. వాస్తవిక ప్రమాణాలకు భిన్నంగా ఉండకూడదు. ప్రభాశిక్షా బద్ధమైన నిర్మితి ఉండాలి. సత్యమై శివమై సుందరమై భాసించాలి. ఆకాశాలను లోకాలను చేరువగా తీసుకొని రావడంతో మానవ జీవనంలో వినూత్న సందర్భాన్ని సృష్టించాలి" (నరసింహామూర్తి, యు.ఎ. 2002: 8)

BHAVAVEENA
Vol. 16, Issue. 6(2), June - 2019.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

భారతఫలం

- డా॥ ఎన్. మృదుల, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సాపూర్, మెదక్ జిల్లా.

'కావ్యం యశసే అర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే।
సద్య: పర నిర్వృతయే కాంతాసమ్మిత తయోపదేశయుజే॥'

కావ్యం యశస్సు కొరకు, ధన సంపాదనకొరకు, వ్యవహారజ్ఞానం కొరకు, అమంగళ పరిహరణం కొరకు, మోక్షసాధన కొరకు, కాంతా సమ్మితమైన ప్రబోధం కొరకు, అని మమ్మటుని అభిప్రాయం. ఈ వాక్యాలు కవి, పాఠకుల నుద్దేశించినవే. ఈ మాటలకు ఆలవాలంగా ప్రాచీన భారతీయ వాఙ్మయం నిలుస్తుంది. తెలుగులో ఆది కావ్యమైన మహాభారతాన్ని పరిశీలించినట్లయితే మహాభారత ఫలాలను స్పష్టంగా తెలియజేసినవారు - 1) రాజ రాజనరేంద్రుడు 2) నన్నయ 3) తిక్కన 4) ఉగ్రశ్రవుడు అని గుర్తించవచ్చు.

1. రాజరాజనరేంద్రుడు

రాజరాజనరేంద్రుడు నన్నయను తెలుగులో భారత రచన చేయమని అడిగాడు.

చ. విమలమతింబురాణములు ...
.... హృదయంబు భక్తితోనే (ఆది ×.10)

వ. 'అయినను నాకు ననవతరంబును శ్రీమహాభారతంబునందుల యభిప్రాయంబు పెద్దయై యుండు'. (ఆది I.11) అని అంటాడు. ఎన్ని శాస్త్రాలు ఎన్ని కావ్యానాటకాలు చదివినా కలగని ఆనందం మహాభారతం చదివితే కలుగుతుందని రాజరాజ నరేంద్రుని అభిప్రాయం. ఒక్కొక్కటి ఒక్కొక్క ఆనందాన్ని ఇవ్వొచ్చు. కాని అన్నింటి ఆనందం ఒక్క మహాభారతమే ఇవ్వగలదు. కారణం, శాస్త్రాలు, కావ్యాలు, నాటకాలు, ఆగమాలు, నీతిసూత్రాలు ఇవన్నీ కలిగింది మహాభారతం. దీనిని చదివితే ఒక పరిపూర్ణత్వం సిద్ధిస్తుందన్నది రాజు అభిప్రాయం అయ్యుండొచ్చు. ఈ మహాభారత కావ్యాన్ని ఒక వంశ చరిత్రలోని ఉత్థాన పతనాలు, జీవితంలోని ఆటుపోట్లు మన కళ్ళముందు కదలాడి జీవితాన్ని దర్శింపజేస్తాయి. అందుకే మహాభారతం నేటికీ పఠనీయ గ్రంథమైంది. భారత కథపై తనకున్న మక్కువను రాజు,

చ. అమల సువర్ణశృంగఖురమై .... ప్రవణంబ కావునన్ (ఆది I.15)

భారతకథను వినాలి అనే ఆసక్తిచేతనే ఈ పరిశుద్ధమైన బంగారపు తొడుగుతో కూడిన కొమ్ములును గిట్టలును కల కపిల వర్ణం కలిగిన వంద ఆవులను యోగ్యులైన వేదాధ్యయనం చేసిన బ్రాహ్మణులకు దానం చేసిన ఆ ఫలితం తప్పక కలుగుతుందని, అందుకే తన హృదయం కూడా భారతకథను వినాలి అనే కోరికను కలిగి ఉందని రాజరాజనరేంద్రుడు అంటాడు. అంటే, మహాభారత ఇతి వృత్తం చదివిన వ్యక్తి లౌకిక జీవితం పట్ల కాంక్షను పెంచుకోడని. జీవితంలోని భోగం అశాశ్వతమని. తనకున్నది తోటివారితో పంచుకోడానికి కుతూహలపడతాడని మనం భావించాలి.

క. బహుభాషల బహువిధముల........ పరమార్థమిలన్ (ఆది I.17)

అనేక భాషలలో, అనేక ప్రక్రియలలో పలువురు జనులవలన భారతకథను వింటూ అందులో అధికమైన ఆసక్తిని పెంచుకొన్న వారికి అనేక యజ్ఞాలు చేయడం వలన కలిగే ఫలం గొప్ప ప్రయోజనంగా సమకూరుతుంది రాజు చెబుతాడు. యజ్ఞయాగాదులు నిర్వహించిన అనంతరం చేయవలసింది దాన ధర్మాలే. అటువంటి ధర్మకర్తృత్వ భావన కలిగించేది మహాభారతం, అని ఈ సందర్భంలో మనం అర్థం చేసుకోవచ్చు.

తిక్కన – దశకుమార చరిత్ర

డా॥ ఎన్. మృదుల, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, జి.డి.సి. నర్సాపూర్, మెదక్ జిల్లా. ఫోన్ : 9441 408 393

ప్రాచీన తెలుగు సాహిత్యంలో తిక్కనది విలక్షణ వ్యక్తిత్వం. ఆయన సాహిత్య వ్యక్తిత్వం ఆధునిక కవులను (శ్రీశ్రీ), ఆయన భాషా ప్రయోగాలు ఆధునిక భాషాశాస్త్రవేత్తలను (ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి) కట్టి పడేసింది. దేశిభాషకు ప్రాముఖ్యమిచ్చే నేటి కవులకు కూడా తిక్కనే ఆదర్శం. ఇందుకు కారణం ఆయన సాహిత్యాన్ని జీవితంతో మేళవించిన నేర్పరి కావడమే.

తిక్కన మంత్రిత్వం కూడా నెరపి ఉండడంతో ఆయన రచించిన నిర్వచనోత్తర రామాయణం, ఆంధ్ర మహాభారతం రెండూ కూడా కావ్యకళనే కాక, రాజసం, లౌకికం, మానవతలను వెలువరిస్తూ ఉంటాయి. ఆయనలోని ఈ బహుముఖీనతను పరిపూర్ణంగా ప్రస్తావించిన ఏకైక కవి కేతన.

దశకుమార చరిత్ర : దశకుమార చరిత్ర పన్నెండు ఆశ్వాసాల కథాకావ్యం. దీనిని కేతన తిక్కనకు అంకితమిస్తూ మొదటి ఆశ్వాసాన్ని సంపూర్ణంగా కృతిభర్త వంశవర్ణనకే నియుక్తం చేశాడు. ఈ ఆశ్వాసం ఆనాటి చరిత్ర తెలుసుకోవడానికి కూడా ఒక గొప్ప ఆధారం.

కేతన మొదటి ఆశ్వాసంలో తిక్కన వంశవర్ణన చేయడమే కాక తిక్కన వ్యక్తిత్వాన్ని ప్రతిఫలింపజేస్తూ ఆశ్వాసాద్యంత పద్యాలను రచించాడు. ఈ పద్యాలలో కేతన ప్రయోగించిన విశేషణాలు తిక్కన ఉత్తమ వ్యక్తిత్వాన్ని పట్టి చూపుతూ కవికి ఉండవలసిన లక్షణాలను కూడా తెలియజేస్తాయి.

కేతన ఆయా పద్యాలలో తిక్కన గూర్చి ప్రస్తావిస్తూ ప్రయోగించిన విశేషణాలను ప్రధానంగా ఆరు విభాగాలుగా గుర్తించవచ్చు. **1. గుణ సంబంధం 2. విద్యా సంబంధం 3. కళా సంబంధం 4. జన సంబంధం 5. వైభవ సంబంధం 6. రూప సంబంధం.** ఈ విభాగాలను పరిశీలించినట్లయితే –

గుణ సంబంధము

కేతన తిక్కనను దగ్గరగా చూసినవాడు కాబట్టి ఆయనలోని అనేక గుణాలను గుర్తించాడు.

1. పవిత్రమూర్తి : కేతన కాలంలో అనేక సందర్భాలలో తిక్కనలోని స్వచ్ఛతను కీర్తిస్తాడు. ఆయనను పవిత్రమూర్తిగా, పుణ్యమూర్తిగా, అమల చరితునిగా భావిస్తాడు.

పవిత్ర చరిత్రుడు 1 ఆ. 3; పుణ్యమూర్తి – 1.101,120; సత్యశీలము – 2.118; అతుల శుభచరిత్రుండు – 2.120; పుణ్య చరిత్రు – 4.128; పుణ్యయుత కృత్యునకున్ – 4.129; నిర్మల మార్గవృత్తి మరఠీయు – 5.134; ఆర్జిత బహువిధ పుణ్య – 8.95; పుణ్యుండు – 9.84; పవిత్రమూర్తి – 9.84; పుణ్యశ్లోకతా పాత్ర – 10.192; అదోషుండు – 10.194; అమల చరిత రూఢుడు – 10.194.

పై విశేషణాలు తిక్కనను పవిత్రునిగా, పుణ్యశీలునిగా, స్వచ్ఛమైన హృదయం కలవానిగా తెలియజేస్తున్నాయి. ఆ పవిత్రతే ఆయనను ఆరాధ్యకవిగా తెలుగు సాహితీ ప్రపంచంలో నిలిపింది.

2. త్యాగశీలి : త్యాగ గుణానికి తిక్కన పరాకాష్ఠ. రాజు వద్ద కవిగా తాను పొందవలసిన మర్యాద, మన్ననలను తనకంటే ముందుగా తోటి కవిమిత్రులకు అందించాలనే తపన కలిగినవాడు తిక్కన. కావ్యగోష్ఠులు ఏర్పరచి అనేకమంది కవులకు అండగా నిలిచినట్లు కేతన ప్రయోగించిన విశేషణాల వల్ల తెలుస్తున్నది. "కవైనవాడు కృతులిచ్చి, తద్వారా రక్ష పొందాలంటే ఎక్కడనో, ఎప్పుడో తప్ప సరసులైన రాజులు గానీ, మంత్రులు గానీ, సంపన్నులు గానీ లభించటమూ దుస్తరమే". ఇన్నీ విచారించగా, కేతన గుండెకు నచ్చిన గుండె ఏమిటంటే – తిక్కరాజు కవి... తిక్కన కవీ, పండితుడూ, తత్పోషకుడునూ. ఈ నా మాటలు కాక కేతన వాక్యాలే చూపుతాను.

తిక్కన సీసపద్యం - ఛందో ప్రియత్వం

ఎస్. మృదుల, తెలుగు విశ్వవిద్యాలయం

సాహిత్య పరిశోధన, ఒక రచయిత లేదా రచనలోని అన్ని కోణాలను పరిశీలించి, ప్రతిబింబించి సమాజంలోని విభిన్నతను అవగతం చేస్తుంది. మానవీయ కోణాన్ని దర్శింపజేస్తుంది. అందుకే శాస్త్ర సామాజికాంశాల పరిశోధన కన్న, సాహిత్య పరిశోధన ఎప్పుడూ భిన్నంగా ఉండటమే కాక, పరిశోధన ఫలితాలు ఒక మెట్టుపైగానే ఉంటాయి.

'భారతీయ సంస్కృతిలో పరిశోధన అంటే ఒక మహాశోధన; అన్వేషణ. శోధకుడు అనేక ప్రశ్నలనుండి విముక్తుడవుతూ గమ్యం కోసం మార్గాన్వేషణ చేస్తూ (పరిశోధన చేస్తూ) అందుకున్నదే పరిశోధన ఫలితం'. (బ్రహ్మానంద, హెచ్.ఎస్. 2008:701) ఈ పరిశోధన ఫలితం వర్తమానంలోనూ భవిష్యత్కాలంలోనూ మార్గనిర్దేశం చేసేదిగా ఉండాలి.

సీ॥ 'ధర్మతత్త్వజ్ఞులు... లాక్షణికులు సర్వలక్ష్య సంగ్రహమని.... పరగుచుండజేసె భారతంబు (ఆం.మహా.ఆది.ప్ర.32) అని నన్నయ పేర్కొన్నట్లుగా అనేక విషయాల సముచ్చయం భారతకావ్యం. అనేక అంశాలతో పాటు పద్య కవికి కావలసిన ఛందోరీతులను కూడా భారతకావ్యం ఇవ్వగలదు.

ఆదికవి నన్నయ్యే అయినప్పటికీ ఆధునిక కవిపండితులను అధికంగా ఆకర్షించినవాడు తిక్కన. తెలుగుపలుకుబడులు, దేశిఛందస్సు, నాటకీయ (నాట్యశాస్త్ర) శైలి, హరిహరాద్వైతం, అంతకు మించి కథా నిర్వహణ వల్ల తిక్కన రచనాశైలి అందరికీ ఆమోదయోగ్యమైనది.

1. తిక్కన రచనలు

తిక్కన రచనలుగా నిర్వచనోత్తర రామాయణం, ఆంధ్రమహాభారతాలు అందుబాటులో ఉన్నాయి. కాని, విజయసేనము, కవిసార్వభౌమ ఛందస్సు, కృష్ణశతకము కూడా తిక్కన కృతులని పండితుల అభిప్రాయము. ఈ మూడు రచనలు పరిపూర్ణంగా లభించటంలేదు. ".... కొన్ని పద్యములు విజయసేనములోనివని పెదపాటి జగ్గనకవి సమకూర్చిన ప్రబంధ రత్నావళిలో నుదహరించియున్నారు. ఈ రత్నావళిని వేటూరి ప్రభాకరశాస్త్రులు గారు ప్రకటించియున్నారు. విజయసేనమిప్పుడెచ్చటను గనుపట్టుటలేదు. ఇది యొక ప్రౌఢ కావ్యమని చెప్పుచు శ్రీ చిలుకూరి వీరభద్రరావు గారాంధ్రుల చరిత్రమున పద్యములను ఉదహరించియున్నారు. ఈ పద్యములు వారికెట్లు లభించినవో తెలియదు".(శేషయ్య, చాగంటి. 1948: 178) అని చాగంటి శేషయ్య గారు అభిప్రాయపడ్డారు. ఈ మూడు గ్రంథాల పూర్తి ప్రతులు దొరికితే తప్ప తిక్కనరచనలుగా వీటిని భావించలేము. ఈ దిశగా తాళపత్ర గ్రంథ పరిశీలన జరగవలసి ఉన్నది.

2. తిక్కన కవి

తిక్కన తాను కావ్యకర్తగా పేరు పొందడానికి పూర్వమే కావ్యభర్తగా పేరుగాంచాడు. కేతన దశకుమార చరిత్రను తిక్కనకు అంకితంగా ఇచ్చాడు. పన్నెండు ఆశ్వాసాల కావ్యంలో మొదటి ఆశ్వాసాన్ని పూర్తిగడా తిక్కన వంశవర్ణనకే కేత నియోగించాడు. ఈ ఆశ్వాసాన్నీ, మిగతా ఆశ్వాస ఆది - అంత్య పద్యాలలో ప్రయోగించిన విశేషణాల వల్ల తిక్కన కవితా వ్యక్తిత్వం మనకు ద్యోతకమవుతుంది.

3. తిక్కన కవితా వ్యక్తిత్వం

'అపూర్వార్థశబ్దచారుకవితమై నెగడిన బాణోచ్ఛిష్టం జగత్రయంబనిన పలుకు సఫలంబయ్యెన్ (ప్ర. 90), తెనుగున సంస్కృతమున జతురుండై తానుభయకవి మిత్రనామము... దాల్చెన్ (ప్ర. 92) లలిత నానా కావ్యములు చెప్పనుభయ భాషలయందు (ప్ర. 93) పద్యాది త్రివిధ కావ్యపారీణునకున్ (ప్ర. 100) ఉభయ కవి మిత్రునకున్ (ద. 129) కావ్యకళాజని (పం. 134) సారకవితా నిర్మాణ చాతుర్య (సప్త. 165) కవితాధన్యుడు (నవ. 84) భారవి కల్పకల్పక పరాభవ కరుణ ధురీణ దీర్ఘబాహుండెలమిన్ (నవ. 85) -ఈ విశేషణాలు తిక్కనను బాణునివలె అర్థశక్తి, శబ్దశక్తి కలవాడని, ఉభయ భాషలయందు పాండిత్యము కలిగి ఇరుభాషా కవులకు మిత్రునివంటివాడని, రెండు భాషలలోనూ అనేక కావ్యాలు చెప్పగలవాడని, పద్యము-గద్యము-చంపూకావ్య రచనా శైలులు తెలిసినవాడని, కావ్యకళ తెలిసినవాడని, కవితా నిర్మాణ చతురత కలవాడని, భారవివలె అర్థగౌరవం కలవాడని, భావభూతి కరుణను అందిపుచ్చుకున్నవాడని తెలియజేస్తున్నాయి. కేతన, తన కావ్యంలో ఎక్కడా కూడా

రామదాసు కీర్తనలు - ఛందచ్ఛాయలు

సంగీత ప్రపంచంలో రామదాసు కీర్తనలు శాశ్వతంగా నిలిచిపోయినట్లే, సాహిత్య జగత్తులోనూ సుస్థిరంగా నిలిచిపోతాయి. రామభక్తిని, ఆధ్యాత్మిక ఔన్నత్యాన్నీ చాటిచెప్పడానికి ప్రయోగించిన ఛందస్సులు, అలంకారాలు, వ్యావహారిక పదాలు ఆయనను ప్రజా వాగ్గేయకారునిగా నిలబెడతాయి. ఈ కీర్తనలు పద సాహిత్యంలోనూ, భక్తి సాహిత్యంలోనూ రామదాసుకు ప్రముఖ స్థానాన్నిస్తాయి.

17వ శతాబ్ది వరకు కీర్తనలు, కృతులు పదాలకు పర్యాయపదాలుగానే ప్రయోగింపబడ్డాయి. (చంద్రశేఖరరావు, మధుర, 2009: 58)

1. పదం : 'పదం సంస్కృత ప్రాకృతాలలోగానీ దేశభాషలలోగానీ రచింపబడి, భావం, రసం, శయ్య మొదలైన కావ్య సామాన్య గుణాలతోనే కాకుండా దైవిక మానుష రచనా పవిత్రమై ఉండాలన్నది లాక్షణికుల' అభిప్రాయం. (లీలావతి, పొన్నా: 2012:7) సంగీత ప్రాధాన్యంతోపాటు సాహిత్య ప్రాధాన్యం కలిగి, దైవాంశ సంభూతుల చేతిలో సృజింపబడిన రచనలే 'పదాల'న్నది లక్షణకర్తల భావనగా తెలుస్తున్నది. తెలుగు భాషలోని ఈ పదకవితలు దేశికవితాశాఖకు చెందినవి. ఇవి మాత్రాఛందస్సుల్లో ఒదిగి మరింత గాన యోగ్యతను సాధించుకున్నాయి.

లక్షణ భేదాన్ని అనుసరించి పదాలు మూడు రకాలు:

1.1. వృత్తపదం

1.2. నిబంధపదం

1.3. అనిబంధ పదం

1.1. వృత్తపదాలు : పదంలోని చరణాలు, నాలుగేసి పాదాలను కలిగి ఉన్నట్లయితే వాటిని వృత్త పదాలంటారు.

ఉదా: ఇందిరాహృదయారవిందాధిరూఢా
ఇందిరాకార సానంద రామప్రభో!
ఎందునేఁ జూడ మీ సుందరానందముల్
కందునో కన్ను లింపొంద రామప్రభో! (పాహిరామప్రభో .....)

ఇటువంటి వృత్తపదాలు రామదాసు కీర్తనల్లో అధికంగానే కనిపిస్తాయి. ఈ వృత్తపదాలలో మూడు భేదాలను గమనించవచ్చు.

1.1.1. సమ వృత్తపదం

1.1.2. అర్ధ సమ వృత్తపదం

1.1.3. విషమ వృత్తపదం

ఎన్. మృదుల
అధ్యాపకులు, తెలుగుశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్. ఫోన్ : 9441 408 393

నన్నయ భారతం - బాల్యం

ఎన్. మృదుల, తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళావాల, నర్సాపూర్, ఫోన్ : 9441 408 393

"అన్ని సాహిత్యములలో మొట్టమొదటనే మహాకవులు పుట్టుదురు. మరల నంతటి కవి భాషలో పుట్టడు. చదురుగా నొకరిద్దరున్నచో నుండవచ్చును. సంస్కృతములో వాల్మీకియు తెలుగులో నన్నయగారు అట్టివారు. తరువాత నే కవులు వారిని మించలేరు. తరువాతి సర్వ కవులకు వారు పెట్టినదియే భిక్ష" (సత్యనారాయణ, విశ్వనాథ, 1956, 25) ఈ వాక్యాలు అక్షర సత్యాలు. ఇటువంటి మహా కవులను అనుసరిస్తూనో, ఖండిస్తూనో ఆయా భాషల్లో సాహిత్యం వివరిస్తూనే ఉంటుంది. జన బాహుళ్యాన్ని ప్రభావితం చేస్తూనే ఉంటుంది.

తెలుగులో తొలి లిఖిత సాహిత్యాన్ని సృజించినది నన్నయే. "ఆంధ్ర శబ్ద చింతామణి, చాముండికా విలాసము, ఇంద్రవిజయము లక్షణ సారము అనునవి నన్నయకృతులు కావు. నందంపూడి శాసనము తప్ప భారతేతరమగు నన్నయ రచన ఏదియు లభింప లేదు" (నాగయ్య,జి. 1983, 108) అని పండితులు తేల్చారు. అందుకే ఆంధ్ర మహాభారతము ఆదికావ్యముగా, నన్నయ ఆదికవిగా నిరూపితమైనది.

"నన్నయ భట్టారకుడు వేంగిని పాలించిన తూర్పు చాళుక్య ప్రభువైన రాజరాజనరేంద్రుని క్రీ.శ. **1022-1061** ఆస్థానంలో కుల బ్రాహ్మణుడనే మంత్రిగా ఉండేవాడు. రాజకీయాలలో విద్యా సాంస్కృతిక విషయాలలో రాజుకు తోడ్పడేవారు. రాజ శాసనాలను పద్య గద్యాత్మకంగానూ, సంస్కృతాంధ్రాలలోనూ రచించేవాడు. ఆనాటి వేంగిదేశ పండిత కవులలో నన్నయ హిమవన్నగ శిఖరం వంటివాడు. తెలుగువారికి కావ్య భాషా భిక్ష పెట్టగలిగిన వాగను శాసనుడు....." (సుబ్రహ్మణ్యం, జి.వి. 2000, 27) అందుకే రాజరాజ నరేంద్రుడు భారతాంధ్రీకరణకు నన్నయను ఎంచుకున్నాడు.

"..... చారిత్రక సత్యము సర్వదా సాపేక్షికమైన సత్యము ఏదో యొకచోట నొక స్థలము నొక కాలములో మాత్రమే యదార్థము. కాని పౌరాణిక సత్యము దేశకాల పాత్రాతీతమైన నిరవధికమై నిర్వికల్పమైన సత్యము. నిత్యనూతనము. సదా సనాతనము... భారతములోని నీతులు విశ్వజనీనములు. భూలోకమున కవతరించిన మానవునకు స్వర్గారోహణమునకు దారి చూపుచున్న మహాభారతము, సార్వకాలిక మానవచరిత్ర. ఈ పరమ సత్యమును సంపూర్ణముగ సాక్షాత్కరింపజేసుకొనిన ఋషికల్పుడు, నన్నయ మహాకవి - యాంధ్ర మహాభారతము నారంభించిన ఆదికవి" (రామకృష్ణమాచార్య, నండూరి, కవిత్రయము 8,9) అందుకే రాజరాజ నరేంద్రుడు భారత ఆంధ్రీకరణను కోరుకున్నాడు. నన్నయ ఆరంభించాడు.

'భారతాన్ని ఆంధ్రీకరించడం' అన్న రాజ రాజ నరేంద్రుని కోరిక వెనకాల మత, రాజకీయ కారణాలేవి ఉన్నా వైయక్తిక కారణాలను కొన్నిటిని ఊహించవచ్చు. రాజరాజ నరేంద్రుడు, తమ్ముడైన విజయాదిత్యునితో యుద్ధంచేసి పోగొట్టుకున్న రాజ్యాన్ని తిరిగి సంపాదించుకున్నాడని చరిత్ర చెబుతున్నది. రాజ్యస్థాపన చేసుకున్న రాజరాజ నరేంద్రునికి పరిపాలనను గాడిలో పెట్టడానికీ, అన్ని వర్గాల ప్రజలలో నైతికత పెంపొందించడానికీ, అందరూ ఆమోదించే ఒక ఆదర్శవంతమైన రాజ్యాంగం అవసరమైంది. పైగా, తమిళ, మలయాళ, కన్నడ భాషలలో వెలువడిన భారతాలు వ్యాసతత్వాన్ని పూర్తిగా వెలువరించలేకపోవడం, అందునా ఇతివృత్తాన్ని మార్చటం వంటి కారణాలే కాక, కౌరవ పాండవుల కథ తన జీవితానికి దగ్గరగా ఉన్నట్లు రాజరాజ నరేంద్రుడు భావించి ఉండవచ్చు. తన మనో భావాలను పరోక్షంగా వ్యక్తీకరించడానికి ఎప్పటికైనా ధర్మానిదే తుది గెలుపు అని చెప్పడానికీ వ్యాస భారతాంధ్రీకరణమొకటే మార్గమని రాజు తలచి ఉండవచ్చు.

పద్దెనిమిది పర్వాల సంస్కృత భారతాన్ని ఆంధ్రీకరించడానికి పూనుకున్న నన్నయ ఆదిపర్వం (8 ఆశ్వాసాలు), సభాపర్వం (2 ఆశ్వాసాలు), అరణ్యపర్వం (4 ఆశ్వా.141ప.వరకు) సగం వద్దే ఆపివేయవలసి వచ్చింది. **"నన్నయభట్టు వ్రాసిన భారత భాగములో సుమారు నాలుగు వేల పద్యములు గలవు. ఆ భాగము సంస్కృతమున సుమారు పదునేడు వేల శ్లోకములలో నున్నది. ఈ లెక్కను బట్టి నన్నయ తన గ్రంథమును నాల్గవ వంతునకు సంక్షేపించేనేమోయని భ్రమపడరాదు. నన్నయభట్టు వ్యాసుని గ్రంథావతారికా గహనమును చాలావరకు ఛేదించి మార్గాన్ని సుగమము చేసెను".** (లక్ష్మీకాంతం, పింగళి, 1985, 48,49) ఈ వాక్యాల వల్ల నన్నయ సంస్కృత భారతాన్ని యథాతథంగా అనువదించకుండా మూలకథకు భంగం కలుగకుండా ఔచిత్యం పాటిస్తూ అనుసృజించాడని చెప్పవచ్చు. దీనికి కారణం లేకపోలేదు - రాజరాజనరేంద్రుని ఆస్థానంలో ధర్మతత్వజ్ఞులు, అధ్యాత్మ విదులు, నీతి విచక్షణులు, కవి వృషభులు, లాక్షణికులు, ఐతిహాసికులు, పరమ పౌరాణికులు కొలువు తీరి ఉండేవారు. **"ఈ విద్వత్సభలు కళలకు విజ్ఞానానికి విలువ కట్టేవిగా ఉండేవి"** (రామానుజరావు, దేవులపల్లి. 1982 :25) కావ్యం వీరందరి మెప్పు పొందిన తరువాతే జన బాహుళ్యంలోకి వచ్చేది. అనేక విషయాల సమాహారమయిన **"ధర్మ తత్త్వజ్ఞులు... భారతంబు"** - ఆది.1.32. వ్యాస భారతం యొక్క ఆత్మను అనుసరించే, నన్నయ భారతాన్ని ఆంధ్రీకరించడానికి పూనుకున్నాడని చెప్పవచ్చు. నన్నయ